

# కథావార్షిక 2010

# కథావార్షిక

## 2010

సంచాలకుడు

మధురాంతకం నరేంద్ర

మధురాంతకం రాజారాం సాహిత్య సంస్థ
15-54/1, పద్మావతినగర్,
తిరుపతి వెస్ట్ - 517 502.
ఫోన్ : 2241588.

✻

# Katha Varshika

A review on Telugu Short Stories Published in 2010

by A.V.Reddy Sastri

Story Writers of Katha Varshika 2010

TSA Krishnamurthy, HRK, Bhagavantham, P.Chinnaiah,
Mallipuram Jagadeesh, Sa. Vem. Ramesh,
Vaadrevu China Veerabhadrudu, P.Satyavathi, Sreepathi,
Ba Rahamthulla & AVN Jagannadh Sarma.

© Katha Varshika Madhuranthakam Rajaram Sahithya Samstha

Chief Editor
Madhurantakam Narendra

First Published : Oct. 2011

by Madhuranthakam Rajaram Sahithya samstha
15-54/1, Padmavathi Nagar,
Tirupati West - 517 502
Phone : 2241588

Cover Paintings by
Kirankumari, Tirupati

Printed at
Sri Sri Printers, VJA., 94906 34849

Copies Available at
Dr. M.Narendra 15-54/1, Sri Padmavathi Nagar,
Tirupati - 2.
Visalandhra Publishing House (All Branches)

Price
Ordinary Edition Rs. 75/- Libraray Edition Rs. 100/-

## మనవి

'కథావార్షిక' ప్రచురణను ప్రారంభించి యీ సంవత్సరానికి దశాబ్ది పూర్తి కావస్తోంది. అనంతమైన కాలయానంలో వొక దశాబ్ది అన్నది చాలా చిన్న భాగమే కావచ్చు! కానీ వో మానవుడి జీవితకాలంలో వొకదశాబ్ది అన్నది చాలా పెద్దదయిన కాల విభజనమే! 2000వ సంవత్సరంతో ప్రారంభించి, యిప్పటివరకూ జరుగుతున్న సామాజిక మార్పుల్ని గమనిస్తే, యిప్పటి జనం చాలా పరిణామశీలమైన, సంక్లిష్టమైన, సందిగ్ధమైన కాలంలో జీవిస్తున్నారని గమనించవచ్చు. బహుశా యిదే అభిప్రాయాన్ని అన్ని కాలాలలోని ప్రజలూ వ్యక్తపరిచే వుండవచ్చు. కానీ జరిగిపోయిన కాలాన్నంతా ఆధారంగా చేసుకుని, గడచిన దశాబ్దాన్ని గమనించినప్పుడు, అది మునుపటి కాలాలన్నింటి కంటే సంక్లిష్టంగా కనబడుతుంది. అలాంటి వొక సంధిఘట్టానికి దర్పణాల్లాంటి సృజనాత్మక రచనలను యేర్చి కూర్చి పుస్తకాలుగా మలచి, వొక చారిత్రకమైన బాధ్యతను నిర్వహించిన సంతృప్తి కథావార్షిక కుంది. ఈ కృషి సంపూర్ణమూ, అనితర సామాన్యమూ అని కథావార్షిక భావించడం లేదు. అయితే చిత్తశుద్ధితో, పారదర్శకతతో, తనకు చేతనయినంత శక్తిసామర్థ్యాలతో యీ పని జరిగిందని యీ సమయంలో సహృదయ పాఠకలోకానికి మనవి చేస్తోంది.

ఇలా యీ కృషి ప్రారంభం గావడానికీ, నిరంతరాయంగా కొనసాగడానికీ అనేక మంది వ్యక్తులూ, సంస్థలూ దోహదపడ్డారు. సంవత్సరానికొకసారి కథాసాహిత్య సింహావలోకనం చేయడమన్నది కథావార్షిక ప్రధానోద్దేశం. ఆయాసంవత్సరాల్లో వచ్చిన కథలన్నింటినీ చదివి, సావధానంగా సమీక్షించడమన్నది వొక పెద్ద కార్యక్రమం. గడచిన దశాబ్దికాలంలో విమర్శనాత్మక వ్యాసాలు రాసిన విమర్శకులందరి దగ్గరి నుంచీ కథావార్షిక స్ఫూర్తిని పొందింది. ఆ బలంతో యీ పనిని యిలాగే కొనసాగించడానికి కావలసిన శక్తిని పెంచుకొంది.

ఆయా సంవత్సరాల కథాసాహిత్య సింహావలోకనాలకు కేవలం పాద సూచికలుగా కొన్ని కథలను ప్రచురించాలన్న నిర్ణయం 2001 లో ప్రారంభమయ్యింది. వస్తు శిల్పాలు రెండూ బాగా కుదిరిన కథల్ని ప్రచురించడానికి కథావార్షిక ప్రయత్నిస్తోంది.

సంవత్సరానికోసారి 'కథాకోకిల' పురస్కారాన్నివ్వడం 1999 నుంచీ ప్రారంభమయ్యింది. కథానికారంగంలో కృషిచేస్తున్న యువరచయితలకు, వారు మరింత పట్టుదలతో తమసాహిత్య వ్యాసంగాన్ని కొనసాగించే స్ఫూర్తి నివ్వడం యీ పురస్కార ప్రధానోద్దేశం. ప్రతి సంవత్సరమూ పురస్కార గ్రహీతను యెన్నిక చేయడానికి చాలా మంది సాహిత్యకారులూ, మిత్రులూ, న్యాయనిర్ణేతలుగా తోడ్పడ్డారు. వాళ్ళందరికీ కృతజ్ఞతలు.

ఈ సంవత్సరం నుంచీ కథాకోకిల పురస్కారాన్నీ, సాహిత్య సింహావలోకనం నిర్వహించే విమర్శకుడికిచ్చే అవార్డునూ, డా॥ బోయరెడ్డి సుబ్రమణ్యం రెడ్డిగారూ, ఆయన శ్రీమతి సుభాషిణిగారూ నిర్వహిస్తున్నారు. వారికి కృతజ్ఞతలు.

కథావార్షిక నిర్వహిస్తున్న యీ కార్యక్రమాలు కేవలం వొకరిద్దరి చేత జరిగే పనులు గావు. ఇలా యిది దశాబ్దికాలంగా కొనసాగడానికి చాలా మంది సాహిత్యాభిమానులూ, రచయితలూ, విమర్శకులూ, సంపాదకులూ, స్నేహితులూ అందించిన సహాయ సహకారాలే కారణం. అందుచేత యీ ప్రముఖ సన్నివేశాన్ని వాళ్ళందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుకునే అవకాశంగా 'కథావార్షిక' భావిస్తోంది. ఈ కృషి యిలాగే కొనసాగేలా, వాళ్ళ అండదండలెప్పటికీ లభించాలని ఆశిస్తోంది.

**– సంచాలకుడు**

## విషయ సూచిక


| | | | |
|---|---|---|---|
| కథా సింహావలోకనం | ఎ.వి.రెడ్డిశాస్త్రి | - | 9 |
| చివరి మజిలీ | టి.ఎస్.ఎ.కృష్ణమూర్తి | - | 31 |
| అల్-ఫతా హోటల్ | హెచ్చార్కె | - | 47 |
| చిట్టచివరి సున్నా | భగవంతం | - | 56 |
| పంపకాలు | పి.చిన్నయ్య | - | 82 |
| టిహిలీ పెళ్ళి | మల్లిపురం జగదీష్ | - | 93 |
| అడివంచుపల్లె | స.వెం.రమేశ్ | - | 104 |
| పాఠాంతరం | వాడ్రేవు చినవీరభద్రుడు | - | 118 |
| ఆవిడ | పి.సత్యవతి | - | 129 |
| మోనాలిసా | శ్రీపతి | - | 137 |
| బడోంకి ఈద్ | బా రహంతుల్లా | - | 151 |
| పులి | ఎ.ఎన్.జగన్నాధశర్మ | - | 164 |




## కథాకోకిల పురస్కారాలు - కథావార్షిక ఆవిష్కరణ - వివరాలు

**1999**

నాలుగు కాళ్ళ న్యాయం - నందిగం కృష్ణారావు
సింహావలోకనం - పాపినేని శివశంకర్
సభాధ్యక్షులు - కొలకలూరి ఇనాక్, స్థలం - తిరుపతి.

**2000**

రెప్పచాటు ఉప్పెన - సి.సుజాత
సింహావలోకనం - డా. రాచపాళెం చంద్రశేఖరరెడ్డి
కథావార్షిక ఆవిష్కర్త - అప్పాజోస్యుల సత్యనారాయణ
సభాధ్యక్షులు - ఎస్.జి.డి. చంద్రశేఖర్, స్థలం - తిరుపతి.

**2001**

సాలభంజిక - కుప్పిలి పద్మ
సింహావలోకనం - కోడూరి శ్రీరామమూర్తి
కథావార్షిక ఆవిష్కర్త - మునిపల్లె రాజు
సభాధ్యక్షులు - ఏటుకూరి ప్రసాద్, స్థలం - హైదరాబాద్.

**2002**

లక్ష్మీ కటాక్షం - తోలేటి జగన్మోహన రావు
సింహావలోకనం - సింగమనేని నారాయణ
కథా చర్చ - వల్లంపాటి వెంకట సుబ్బయ్య, ఓల్గా,
స్వామి, కె.శ్రీనివాస్, రాచపాళెం చంద్రశేఖరరెడ్డి
స్థలం - అనంతపురం.

**2003**

ఊటబాయి - పెద్దింటి అశోక్ కుమార్
సింహావలోకనం - అంపశయ్య నవీన్
కథావార్షిక ఆవిష్కర్త - ఎస్.సదాశివ
సభాధ్యక్షులు - రామా చంద్రమౌళి, స్థలం - వరంగల్.

**2004**

వీరగల్లు - బండినారాయణ స్వామి

సింహావలోకనం- ఓల్గా

కథావార్షిక ఆవిష్కర్త - సింగమనేని నారాయణ

సభాధ్యక్షులు - జానమద్ది హనుమచ్ఛాస్త్రి. స్థలం- కడప.

**2005**

ఒక పొట్టివాడు ఇద్దరు పొడుగు వాళ్ళ కథ - ఎ. అప్పల్నాయుడు

ముఖాముఖి - పి. రామకృష్ణ

కథావార్షిక ఆవిష్కర్త - డా. బోయరెడ్డి సుబ్రమణ్యంరెడ్డి, (యు.ఎస్.ఏ)

సభాధ్యక్షులు - వాసిరెడ్డి నవీన్. స్థలం - హైదరాబాదు

**2006**

రఘోత్తమరెడ్డి కథలు - తుమ్మేటి రఘోత్తమ రెడ్డి

సింహావలోకనం - కేతు విశ్వనాథరెడ్డి

కథా వార్షిక ఆవిష్కర్త - పి. రాజేశ్వరరావు

సభాధ్యక్షులు - భూమన్, స్థలం - తిరుపతి.

**2007**

భారతం బొమ్మలు-మరికొన్ని కథలు - గోపిని కరుణాకర్

కథా చర్చ - బి.తిరుపతిరావు, వాడ్రేవు చినవీరభద్రుడు, గుడిపాటి

కథా వార్షిక ఆవిష్కర్త - శీలా వీర్రాజు

సభాధ్యక్షులు - భూమన్, స్థలం - తిరుపతి

**2008**

బందీ - చిలుకూరి దేవపుత్ర

సింహావలోకనం - ఆడెపు లక్ష్మీపతి

ఆవిష్కర్త - పెద్దిభొట్ల సుబ్బరామయ్య

స్థలం - నెల్లూరు

**2009**

సింహావలోకనం - ఎన్.వేణుగోపాల్

# కథా వార్షిక 2010

# సింహావలోకనం

ఎ.వి.రెడ్డిశాస్త్రి



కథకుడు గానూ, విమర్శకుడి గానూ రెడ్డిశాస్త్రి గారు ప్రముఖులు. సంప్రదాయం పైన గౌరవమూ, ఆధునికతపైన అభిమానమూ ఆయన దృక్పథంలో ప్రస్ఫుటంగా కనబడతాయి. 'అసంగత సంగతాలు' అనే పేరుతో ప్రచురితమైన ఆయన కథల సంపుటం ఆయనకున్న తాత్త్విక దృక్పథానికీ, ఆధునిక కథానికా ధోరణులపైన ఆయనకు వున్న అవగాహనకూ గొప్ప వుదాహరణగా రూపొందింది. ఆంగ్ల సాహిత్య అధ్యయనంతో బాటూ యెప్పటికప్పుడు సమకాలీన సాహితీ విషయాల పట్ల స్పందిస్తూ వుండడం ఆయన వ్యక్తిత్వం లోని విశిష్టతలు.



2010లో వచ్చిన కొన్ని మంచి కథల గురించి నాలుగు మాటలు చెప్పాలి అనుకోగానే – నాలో ఒక సందేహం చోటు చేసుకుంది. "అసలు మనం కథలు ఎందుకు రాస్తాం, కథలు ఎందుకు చదువుతాం" ఇదీ ఆ సందేహం. దాంతో కథల పుట్టుక గురించి ఆలోచించాను. భాష, లిపి – వీటన్నిటికన్నా ఎంతో ముందు కాలం నుంచీ – కథలు వుండి వుంటాయి. మనుషులు వారిలో వారు మాట్లాడుకునే దశలోనే కథ ఆవిర్భావం జరిగివుండాలి. కథ అల్లడానికి పరిశీలన, ఆలోచనా అవసరం. ఆదిమ మానవుడు తనకింక నిత్యం వేధించే ప్రాణభయం లేదని, తనకి తగిన భద్రత వుందనీ, ఆహారం కోసం తను అనుక్షణం వెదుకులాడవలసిన అవసరం లేదనీ తాను కాసేపు ఎక్కడేనా విశ్రాంతిగా (సోమరిగా) గడపడానికి అవకాశం వుందనీ, తను చుట్టుపక్కల వారితో కబుర్లు చెప్పుకోవడానికి కూడా సమయం వుందనీ గ్రహించిన స్థితిలో కథ ఆవిర్భావం చెంది వుంటుంది. మిగిలిన లలిత కళల్లాగే కథని చెప్పే నేర్పు (కథ + నేర్పు = శిల్పం) కూడా అందరికీ అబ్బదు. కొందరికే వుంటుంది కథలు చెప్పగలిగే (రాయగలిగే) సామర్థ్యం. అలాగే వినడం, చదవడం కూడా. అందరూ కథలూ, కవితలూ వినరు. కొందరికే ఆ వినడం, చదవడం అలవాటవుతుంది.

చదవడంలో కాలక్షేపం కోసం చదవడం, విశ్లేషించుకుంటూ చదవడం – ఇలా రెండు రకాలున్నాయి. విశ్లేషించుకుంటూ చదివేవాళ్ల సంఖ్య చాలా పరిమితంగా వుంటుంది. విశ్లేషించడం అన్నది – గుర్తింపు పొందిన విమర్శనా సూత్రాలకు అనుగుణంగా జరగవచ్చును. అలా కాకపోతే – కేవలం ఇంప్రెషనిస్టిక్ పద్ధతిలో – నా మనస్సుకి ఈ రకమైన భావం కలిగింది ఈ రచన చదువుతూ వుంటే అన్న ధోరణిలో. దీనికి రీడర్ రెస్పాన్స్ క్రిటిసిజమ్ అని కూడా అంటారు.

ఏతావాతా ఒక కథ మంచిదో కాదో నిర్ణయించటానికి ఎన్నో రకాలైన అభిప్రాయాల వడపోత – కాగితం ద్వారా ఆ కథ వడియగట్టబడిన తర్వాతనే దాని నిగ్గు తేలుతుంది.

మంచి కథ రాయడానికి ఏవేనా సూత్రాలు వున్నాయా? ప్రయత్నపూర్వకంగా గొప్ప సాహిత్యాన్ని ఎవరూ సృష్టించలేరు. ఒక వివాహంలోనో, ఒక విందులోనో – అందరూ స్థూలంగా ఫలానా వంటకం చాలా రుచిగా వచ్చింది – అనుకోవచ్చును. ఆ ఒక్క వంటకాన్నీ అందరికీ నచ్చుబడి అయేటట్టుగా తయారుచేయాలి అని ఏ వంటవాడూ అనుకోడు కదా! తను చేసిన ప్రతి వంటకం బాగా చెయ్యాలి, ప్రతి వంటకాన్ని అందరూ మెచ్చుకుంటూ ఆరగించాలి అనే గాఢంగా కోరుకుంటాడు. కానయితే, అలా జరగదు. అనుకోకుండా ఏదో ఒక వంటకం తాలూకా పాకం అద్భుతంగా కుదిరి – అందరి మన్ననినీ చూరగొంటుంది. రచన విషయంలో కూడా ఇదే సూత్రం వర్తిస్తుందని అనుకుంటున్నాను. అసంకల్పితంగానే – అన్ని హంగులూ చక్కగా కుదిరిపోయి – ఓహో ఎంత మంచి కథ వచ్చింది, ఎంత మంచి నవల వచ్చింది, ఎంత మంచి విమర్శ వచ్చింది అని రసజ్ఞులైన పాఠకులందరూ రసానంద స్థితిలోకి వస్తారు.

మంచి కవిత్వం స్పాంటేనియస్ ఓవర్ ఫ్లో ఆఫ్ ఇమోషన్స్ ఫలితం అంటాడు వర్డ్స్‌వర్త్. కాదు, మంచి కవిత్వం చాలా ప్రయత్నపూర్వకంగా జరిగే ప్రక్రియ అంటాడు టి.ఎస్.ఇలియట్. కిరాతకునిచే నేలకూల్చబడిన క్రౌంచ పక్షిని చూచి, కరుణతో చలించిపోయిన వాల్మీకి మహర్షి నోటినుంచి అప్రయత్నంగా

"మానిషాద ప్రతిష్ఠాంత్య మగమ: శాశ్వత: సమా:<br>
యత్ క్రౌంచ మిథునా దేక మనవథీ కామమోహితామ్"

అన్న శ్లోకం వెలువడిందట. నిజమైన సాహితీ ప్రియులందరి మనస్సుల్లోనూ స్థిరంగా నాటుకుపోయిన శ్లోకం అది.

షేక్స్పియర్ 73వ సానెట్ That time of year thou mayest in me behold. కంటే మధురమైన పద్యం మరొకటి ఏదేనా వుంటుందా?

heard melodies are sweet, but those unheard are sweeter అని గ్రేసియన్ ఆర్న్‌లో కీట్స్ రాసిన వాక్యాలు,

"నా తెలంగాణ కోటి రత్నాల వీణ' అన్న దాశరథి కవిత – ఇవన్నీ అసంకల్పితంగా వెలువడిన అపూర్వ కవితా సన్నివేశాలైవుంటాయి. ఇప్పుడు టి.ఎస్.ఇలియట్ రాసిన "ది లవ్ సాంగ్ ఆఫ్ జె.ఆల్‌ఫ్రెడ్ ప్రోక్ పద్యాన్ని చదివి చూడండి:

Let us go then, you and I,

When the evening is spread out against the sky like a patient etherized upon a table: ఈ కవిత్వపు పనివాడితనాన్ని మెచ్చుకోకుండా ఉండలేం. కాని అది నిశ్చయంగా మాటల్ని పేర్చుకుంటూ రాసిన టెక్నికల్ కవిత్వం. ఇదే విధంగా ఏ హంగూ

ఆర్భాటాలు లేకుండా సాగే "ది ఓల్డ్‌మాన్ అండ్ ది సీ" పెద్ద కథ పాఠకుల మనస్సుల్లో స్థిరంగా నిలిచి పోతుందా? లేక అడుగడుగునా అంతరార్థాలతో పాఠకుల్ని ఇబ్బంది పెట్టే 'యులిసిస్' నవల గొప్పదా? చెప్పవచ్చేదేమంటే గొప్ప కథని ప్రయత్నపూర్వకంగా తయారు చెయ్యగలగడం అన్నది అసాధ్యం. మంచి కథ అన్నది – మనస్సనే మానససరోవరం నుండి తన్నుకువచ్చే గంగా స్రోతస్విని లాంటిది.

అయితే, శిల్పం ప్రాధాన్యతని సంతరించుకున్న ఈ రోజుల్లో, ప్రతి కథకుడూ తను చెప్పదల్చుకున్న కథని, తనకు చేతనైనంత నాటకీయంగా, జిలుగు సింగారాలతో ఆవిష్కరించాలనే చూస్తున్నాడు.

సాహిత్యం ద్వారా మన ప్రత్యేక అస్తిత్వాన్ని నిరూపించుకోవాలి అనే వాదం కూడా ప్రబలంగా వినపడుతోంది ఈ రోజుల్లో. అయితే ప్రయత్నపూర్వకంగా రాసి ఏనాడూ, ఏ రచయితా తన అస్తిత్వాన్ని పదిలం చేస్కోలేదు. సాహిత్యపు గొప్పదనం మనకి అస్తిత్వాన్ని యివ్వాలి గాని, – అస్తిత్వ నిరూపణ కోసం మనం ప్రయత్నపూర్వకంగా రాసే సాహిత్యం ఎన్నటికీ అస్తిత్వాన్ని ఇవ్వదు. టి.ఎస్.ఇలియట్ తన వ్యాసం 'ట్రడిషన్ అండ్ ఇండివిడ్యువల్ టాలెంట్' లో రచన గురించి (కవిత్వం గురించి) చెపుతూ, Poetry is not turning loose of emotion, but an escape from emotion; it is not an expression of personality, but an escape from personality అంటాడు.

వాల్మీకి, వ్యాసుడు, షేక్స్పియర్, హోమర్ ఎక్కడేనా తమ పెర్సనాలిటీని చూపించుకోవాలని గాని, తమ అస్తిత్వాన్ని నిరూపించుకోవాలని గాని ప్రయత్నం చేశారా? అయినా, వారి రచనల ద్వారా వారు మన మనస్సుల్లో స్థిరంగా నిలబడే వున్నారే!

'పలికెడిది భాగవతమట
పలికించెడి వాడు రామభద్రుండట' అంటారు పోతనగారు.

అదీ ఉత్తమ సాహిత్యానికి వుండవలసిన లక్షణం – "నేనే చెప్పేది!" అనే అహంకార భావం నుండి "నేను కాదు చెప్పేది" అనే లోకోత్తర భావం లోకి రచయితే రాగలిగితేనే ఉత్తమ రచన వస్తుంది.

అంచేత గొప్ప కథల్ని ప్రయత్నపూర్వకంగా మనం తయారుచెయ్యడం అన్నది బహుశా అసాధ్యం. మంచి రచనలు చెయ్యాలనే తపన రచయితలందర్లోనూ వుంటుంది. అయితే కథారచనకి మనకి లభ్యమవుతున్న భూమిక ఎలా వుంది? పాఠకులు వున్నారు – లేకపోలేదు. ఎన్ని అవరోధాలు ఎదురవుతున్నా, ఎలాగో ఓలాగ వీలుచేసుకుని చదవడానికి తంటాలు పడుతూనే వున్నారు పాఠకులు. మానవ నాగరికత ఆరంభమయిందగ్గర్నుండి మానవ జీవితం ఆకలిదప్పికలకి అతీతంగా గడపడానికి వెన్నెముకలాగ నిలబడిన వ్యవసాయానికి 20వ శతాబ్దంలో మానవుడు – ప్రపంచవ్యాప్తంగా – శలవిచ్చేడు. ఎలక్ట్రానిక్ కమ్యూనికేషను, కంప్యూటరీకరణ ఏ

రకమైన వుత్పత్తి సాధనాలో స్పష్టంగా తెలియకపోయినా – ప్రపంచవ్యాప్తంగా అత్యధికులు ఈ ఐటి రంగంలోనే పనిచేస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా ఎడ్వర్టయిజ్‌మెంటు గురించి ఎంత పెద్ద మొత్తంలో మనం డబ్బు ఖర్చు చేస్తున్నామో ! – ఎడ్వర్టయిజ్‌మెంటు దేనినీ తయారుచెయ్యదు. కేవలం కొత్త వస్తువుల యెడల కోరికల్ని మాత్రం కలిగిస్తుంది. ఇంత నిరుపయోగమైన పనికి ఎంత భారీగా నిధుల్ని వెచ్చిస్తున్నామో !. ఒక చేగోడీల ఫ్యాక్టరీ వుందనుకుందాం. అది ప్రతిరోజూ సాయంత్రమయేసరికి – కొన్ని కిలోల, కొన్ని బస్తాల చేగోడీలని తయారుచేస్తుంది. కాని – కొన్ని వందల కంప్యూటర్లు వున్న ఒక ఐటి ఆఫీసులో కొన్ని వందలమంది ఉద్యోగులు – వస్తు రూపంలో దేనిని తయారుచేస్తారు? 'భోగట్టా'ని, ఇన్‌ఫర్మేషన్‌ని, చోద్యం ఏమిటంటే మంచి ఏసీ గదుల్లో రివాల్వింగ్ కుర్చీల్లో, ఎంతో చక్కగా డ్రెస్ చేసుకుని కూర్చున్న ఈ వైట్ కాలర్ ఉద్యోగులు – మతి చెదిరేంత పెద్ద మొత్తాల్లో జీతాలు తీసుకుంటూ – ప్రతిరోజూ సాయంకాలం అయేసరికి ఏ వస్తువును వుత్పత్తి చేస్తారు? ఇలాంటి పనికిమాలిన పరిజ్ఞానం తయారుచెయ్యడానికి ప్రభుత్వాలు, ప్రజలు – వుద్దేశపూర్వకంగా వ్యవసాయాన్ని వదిలేసుకుని – పట్టణీకరణ, ప్రపంచీకరణ, ఆధునికీకరణ, కంప్యూటరీకరణ, మోటారు వాహనీకరణ, టెలివిజనీకరణ, సెల్‌ఫోనీకరణ చేస్తున్నాం. ఈ ఆధునికీకరణ, వ్యాపార సంస్కృతి – మనిషి కాలాన్ని పూర్తిగా తినేసి మనిషిని అవిశ్రాంతంగా పరుగులు తీసే యంత్రంగా మార్చివేసింది. దీని పర్యవసానంగా – సాహిత్యాన్ని చదివి, ఆనందించే లక్షలాది పాఠకుల్ని మనం కోల్పోలేదా? "నాకు చదవాలని ఎంత కోరికోనండీ, కాని చదవడానికి ఒక్క నిముషమేనా వ్యవధి వుండడం లేదు" అని వాపోతున్న వారిని చాలామందిని చూశాన్నేను.

ఇక – భవిష్యత్‌లో మనకి పొటెన్షియల్ రీడర్స్ కావలసిన లక్షలాది యువకులు – ఇంగ్లిషు మీడియం చదువులు, పోటీపరీక్షలు తాకిడిలో – పాఠకులు కాకుండా పోతున్నారు.

ప్రపంచవ్యాప్తంగా – ఐటి విప్లవ ప్రభావం వల్ల – పాఠకుల సంఖ్య గణనీయంగా పడిపోతోంది. మిగిలిన కొద్దిపాటిమంది పాఠకులు కూడా తీవ్రమయిన – ఒత్తిడికి లోనవుతూనే – తమ పఠనావ్యాసంగాన్ని కొనసాగిస్తున్నారు. పాఠకుల్లో అధిక సంఖ్యాకులు కాలక్షేపం కోసం కథలు చదివేవారే. కథల్ని చదివి, గుణవిభజన చేసి, విశ్లేషించి ఆనందించే వాళ్ల సంఖ్య చాలా తక్కువ.

ఇది పాఠకుల పరిస్థితి అయితే, ఇక కథారచయితల స్థితి ఎలా వుంది? గత రెండు మూడు దశాబ్దాల కాలంలో తెలుగునాట అనేక 'ఉద్యమాలు', పెనుమార్పులు చోటుచేసుకున్నాయి. దళిత సాహిత్య ఉద్యమం, దళిత సాహిత్య అస్తిత్వం, తెలంగాణ అస్తిత్వ సాహిత్యం, హైదరాబాద్ జీవనాన్ని తలక్రిందులు చేస్తూ రింగురోడ్డులు, హైటెక్కు సిటీలు, రియల్ ఎస్టేటులు, 'మన యిల్లు' అనే కాన్సెప్టును తుడిచిపారేస్తూ బహుళ అంతస్తుల అగ్గిపెట్టెల భవంతులు, అండర్‌గ్రౌండు ట్రెయిన్లు – యిలా ప్రతి మనిషి

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=1376**

* * *